# Visit of Vice President of India to Cambodia (11-13 November 2022)

November 07, 2022

# కంబోడియాలో భారత ఉప రాష్ట్రపతి పర్యటన (11-13 నవంబర్ 2022)

నవంబర్ 07, 2022

1. ఆసియాన్-భారత్ స్మారక సదస్సు మరియు 17వ తూర్పు ఆసియా సదస్సులో పాల్గొనేందుకు, భారత ఉప రాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్‌కర్, 2022 నవంబర్ 11-13 తేదీల్లో కంబోడియాలో పర్యటించనున్నారు. ఆసియాన్‌కు ప్రస్తుతం నాయకత్వం వహిస్తున్న కంబోడియా ఈ సదస్సులను నిర్వహిస్తోంది. ఉప రాష్ట్రపతికి తోడుగా విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ కూడా ఉంటారు.

2. నామ్ పెన్‌లో 2022 నవంబర్ 12న జరిగే ఆసియాన్-భారత్ స్మారక సదస్సుకు ఉప రాష్ట్రపతి హాజరవుతారు. ఆసియాన్-భారత్ సంబంధాలకు ఈ ఏడాది 30వ వార్షికోత్సవంగా నిలుస్తోంది అలాగే దీన్ని ఆసియాన్-భారత్ స్నేహ సంవత్సరంగా జరుపుకుంటున్నారు.

3. 2022 నవంబర్ 13న ఉప రాష్ట్రపతి 17వ తూర్పు ఆసియా సదస్సులో పాల్గొంటారు, దీనిలో 10 ఆసియాన్ సభ్య దేశాలు (అవి ఏంటంటే, బ్రూనై దారుస్సలామ్, కంబోడియా, ఇండోనేషియా, లావో పీడీఆర్, మలేషియా, మయన్మార్, సింగపూర్, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్ మరియు వియత్నాం) అలాగే దాని ఎనిమిది సంప్రదింపుల భాగస్వాములు – భారత్, చైనా, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యునైటెడ్ స్టేట్స్ మరియు రష్యా పాలుపంచుకుంటాయి.

4. ఈ పర్యటన సందర్భంగా ఉప రాష్ట్రపతి, కంబోడియా నాయకత్వంతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహిస్తారు. సదస్సుల సందర్భంగా, ఇతర దేశాల నాయకులతో సైతం ద్వైపాక్షిక భేటీలు జరుపుతారు.

5. నామ్ పెన్ నుండి తిరిగివచ్చేటప్పుడు ఉప రాష్ట్రపతి సీమ్ రీప్‌ను కూడా సందర్శిస్తారు, అక్కడ ఆయన కంబోడియన్ వారసత్వ ప్రదేశాల్లో భారత్ చేపడుతున్న సంరక్షణ మరియు పునరుద్ధరణ పనులను సమీక్షిస్తారు.

**న్యూఢిల్లీ**

**7 నవంబర్ 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.